రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, జూన్ 10: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని అంత రాలయంలో మూలవరులకు ముత్యాలు పొదిగిన ప్రత్యేక తొడుగులను అర్చకులు సోమవారం ధరింపజేశారు(ముత్తంగి అలంకరణ). నిత్య కల్యాణ మూర్తులకు బేడా మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న 35 జంటలకు ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇదే వేదికపై పట్టాభిషేకం చేశారు.

దేవస్థానానికి మైక్ సెట్‌కు విరాళం

రూ.1.55 లక్షలు అందించిన దాతలతో దేవస్థానం ఈవో రమాదేవి

భద్రాచలం, జూన్ 10: భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానంలోని చిత్రకూట మండపంలో మైక్ సెట్ ఏర్పాటుకు ఏపీలోని శ్రీకాకుళం పట్టణం భూపాలరావు వీధికి చెందిన పరిణమ్ రామారావు-కృష్ణవేణి దంపతులు సోమవారం రూ.1.55 లక్షలను దేవస్థానం ఈవో ఎల్.రమాదేవికి అందజేశారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

రేపు హుండీల ఆదాయం లెక్కింపు

భద్రాచలం, జూన్ 10: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలోని హుండీల ఆదాయాన్ని బుధవారం లెక్కించనున్నట్లు ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. పర్ణశాల రామాలయం హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించనున్నట్లు పేర్కొన్నారు.

పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు

సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందిస్తున్న ఏఎస్పీ పరితోశ్ పంకజ్

భద్రాచలం, జూన్ 10: భద్రాచలం డివిజన్‌లోని పోలీస్ అధికారులకు భద్రాచలంలో నాలుగు రోజులపాలు శిక్షణాతరగతులు జరిగాయి. పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను, ప్రతిభ చూపిన వారికి జ్ఞాపికలను సోమవారం ముగింపు కార్యక్రమంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు.

బీటెక్‌లో ప్రవేశానికి ఆహ్వానం

ఇల్లెందు రూరల్, జూన్ 10: కేయూకు అనుబంధంగా ఉన్న కొత్తగూడెంలోని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బీటెక్‌లో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు మొత్తం 10 సీట్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. మైనింగ్ ఇంజినీరింగ్-2, కంప్యూటర్ సైన్స్-2, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-2, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్-2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇం.ఇనీరింగ్-2 సీట్లు ఉన్నాయని వివరించారు. టీజీ ఎప్‌సెట్‌లో ఉత్తీర్ణులై న వారు దరఖాస్తు చేసేందుకు అర్హులన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

భద్రాచలం, జూన్ 10: వాతావరణం మార్పు కారణంగా అనారోగ్యం సోకే పరిస్థితి ఉన్నందున పాఠశాలలకు వచ్చే గిరిజన విద్యార్థుల మానసిక స్థితిని గమనించి, వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సంబంధిత యూనిట్ అధికారులను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ ఆదేశించారు. ఆయన సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ముందుగా, యూనిట్ అధికారులతో మాట్లాడారు. ఆ తర్వాత, గిరిజన దర్బార్‌లో దరఖాస్తులను స్వీకరించారు. అధికారులు డేవిడ్‌రాజ్, మణెమ్మ, వెంకటేశ్వర రాజు, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా జమ చేయాలి

దమ్మపేట, జూన్ 10: వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతులకు రైతు భరోసా సాయాన్ని వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెచ్చా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం మండలానికి వచ్చారు. కొందరు రైతులతో మాట్లాడారు. దమ్మపేట మండలంలో సుమారు 70 నుంచి 80 వేల ఎకరాల సాగు భూమి ఉండగా, ప్రభుత్వం కేవలం మూడువేల ఎకరాలకే పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలను ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు.

కార్మికులపై కక్ష సాధింపు చర్యలు విడనాడాలి

మణుగూరు టౌన్, జూన్ 10: కేపీయూజీ గని మేనేజర్ కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికులపై చూపెడుతున్న కక్ష సాధింపు చర్యలను విడనాడాలని టీబీజీకేఎస్ నాయకుడు నాగిల్లి వెంకట్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధన కోసం పనిచేస్తున్న కార్మికుడిని చట్టబద్ధంగా రావాల్సిన పేడే, పీహెచ్‌డీలు కొంతమంది కార్మికులకే కల్పిస్తూ కొంతమంది కార్మికులను నిబంధనల పేరుతో దూరం పెట్టడం సరైంది కాదన్నారు. మేనేజర్ సూచించిన వారికే పనుల్లో అవకాశాలు దక్కుతున్నాయన్నారు. ఇలాంటి పద్ధతి మానుకుని ప్రతి కార్మికుడిని సమానంగా చూడాలని కోరారు.

ఇద్దరు ఏజీఎం అధికారులకు ఉద్యోగోన్నతులు

జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్

కొత్తగూడెం సింగరేణి, జూన్ 10 : సింగరేణి సంస్థలో ఎంతో కీలకమైన పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న ఏజీఎం స్థా యి అధికారులు ఇద్దరిని ఉద్యోగోన్నతి కల్పి +స్తూ అదే విభాగంలో నియమించిన ట్లు యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. కొత్తగూడెం సింగరేణి సూపర్‌బజార్‌లో జీఎం పర్సనల్‌గా పనిచేస్తున్న సామ్యూల్ సుధాకర్‌ను జీఎం పర్సనల్(వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ)గా బదిలీ చేశారు. కార్పొరేట్ ఎడ్యుకేషన్ విభాగంలో ఏజీఎం పర్సనల్‌గా ఉన్న బెర్నడెట్ నికోలస్‌ను కార్పొరేట్ ఎడ్యుకేషన్ జీఎంగా నియమించారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

కొత్తగూడెం సింగరేణి, జూన్ 10 : సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఇల్లెందు బంగ్లోస్ ఏరియాలో సోమవారం కాంట్రాక్టు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాము, విష్ణు, రమేశ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాల విద్యార్థులకు అభినందన

భద్రాచలం, జూన్ 10: స్థానిక గిరిజన బీఈడీ కళాశాలలో చేరుతున్న విద్యార్థులకు ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ సోమవారం ఓ ప్రకటనలో అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా ఈ కళాశాలకు గుర్తింపు ఉందని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

అశ్వారావుపేట: మాట్లాడుతున్న ఏడీఏ తాతారావు, ఇల్లెందు రూరల్: తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖాధికారి రమేశ్, కొత్తగూడెం టౌన్: రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న దృశ్యం

అశ్వారావుపేట, జూన్ 10: విత్తన విక్రయాల్లో డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని అంతర్గత తనిఖీ అధికారి, మణుగూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు బండబోయిన తాతారావు హెచ్చరించారు. విత్తన డీలర్లతో స్థానిక రైతు వేదిక భవనంలో సోమవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. విక్రమించిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డులో వివరాలు ఉండాలని, రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. పట్టణంలోని కొన్ని విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. నిల్వల వివరాలను పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు వస్తే డీలర్‌షిప్ రద్దు

ఇల్లెందు రూరల్, జూన్ 10: విత్తనాలను బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని, నిర్దేశిత ధరకు మించి అమ్ముతున్నారని ఆధారాలతో ఫిర్యాదు అందినట్లయితే సంబంధితుల డీలర్‌షిప్ రద్దు చేస్తామని కొత్తగూడెం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుడు డి. రమేష్ హెచ్చరించారు. మండలంలోని విత్తన దుకాణాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. విత్తనాలను కొనేందుకు వచ్చిన రైతులతో మాట్లాడారు. ఒకే కంపెనీవి కాకుండా రెండు, మూడు రకాల విత్తనాలను వేసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలను కొనాలని, రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. రసీదుపై లాట్ నంబర్, తేదీ వివరాలు ఉండాలన్నారు. ఈ రసీదులను పంట కాలం పూర్తయ్యేంత వరకు భద్రంగా దాచుకోవాలని సూచించారు.

విత్తన దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

కొత్తగూడెం టౌన్, జూన్ 10 : సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న విత్తన దుకాణాల్లో సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఏడీఏ పి.వాసవీరాణి పాల్గొని రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఎంతమందికి విత్తనాలు విక్రయించారు, ఎంఆర్‌పీ ధరలకు విక్రయించారా లేదా ఎక్కువ ధరలకు విక్రయించారా, ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల విత్తనాలు ఉన్నాయా లేదా నకిలీ విత్తనాలు ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి నర్మద పాల్గొన్నారు.

అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు

జూలూరుపాడు, జూన్ 10 : అధీకృత డీలర్లు పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామని ఇల్లెందు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.వాసవీరాణి హెచ్చరించారు. టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో భాగంగా మండలంలోని వెంగన్నపాలెం, కొమ్ముగూడెం, గుండెపుడి, గ్రామాల్లోని విత్తన దుకాణాల్లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్‌తోపాటు అనుమతుల పత్రాలను పరిశీలించారు. పత్తి విత్తనాలు విక్రయించిన బిల్లులు, రిజిష్టర్లను తనిఖీ చేశారు. వారివెంట మండల వ్యవసాయశాఖాధికారి రఘుదీపిక ఉన్నారు.

వలస గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాట్లాడుతున్న డాక్టర్ వాసవికిరో

చండ్రుగొండ, జూన్ 10: చీకటిలో మగ్గుతున్న వలస గిరిజనుల(ఆదివాసీలు)ను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆల్ ఇండియా గిరిజన ఫోరం నాయకురాలు, జార్ఖండ్‌కు చెందిన ప్రొఫెసర్ డాక్టర్ వాసవికిరో డిమాండ్ చేశారు. మండలంలోని బెండాలపాడు సమీపంలోని వలస ఆదివాసీ గ్రామం ఎర్రబోడును ఆదివారం రాత్రి ఆమె సందర్శించారు. గ్రామస్తులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ గ్రామానికి ఇప్పటివరకూ కరెంటు, మంచినీరు, సరైన వైద్య సదుపాయం, రోడ్లు లేపకపోవడంపై విస్మయం, విచారం వ్యక్తం చేశారు. వీటిని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతుకూలీ సంఘం జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ఆవునూరి మధు, ఎస్‌కె ఉమర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

అశ్వారావుపేట, జూన్ 10 : అతివేగంగా వెళ్తున్న లారీని పోలీసులు నిలిపి మాట్లాడుతుండగా.. మరో వ్యాన్ వెనుక నుంచి ఢీకొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా కుందారం గ్రామానికి చెందిన రైతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా జామీ మండలం లొట్లగూడెం సంతలో పశువులను కొనుగోలు చేసి అశ్వారావుపేట మీదుగా మూడు వ్యాన్లలో తరలిస్తున్నారు. స్థానిక సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా వ్యాన్లు ఆపే ప్రయత్నం చేశారు. వ్యాన్లను రోడ్డుకు పక్కకు తీస్తూనే డ్రైవర్లు ఆగకుండా వెళ్లిపోయారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీను పెట్రోలింగ్‌లో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వ్యాన్లను వెంబడిస్తుండగా నారంవారి గూడెం సమీపంలో ఒక లారీ బంపర్ పోలీస్ కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు స్వల్పంగా దెబ్బతిన్నది. లారీని నిలుపుదల చేసిన పోలీస్ సిబ్బంది డ్రైవర్ వివరాలు సేకరిస్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన కెమికల్ తరలిస్తున్న వ్యాన్ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కొండ్రాకు శ్రీను, వ్యాన్‌లో ఉన్న కోలా నరసింహారావు, దామల బాబూరావు తీవ్రంగా గాయపడ్డారు. పోలీస్ కారును కూడా ఢీకొంది. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతివేగంగా వ్యాన్ నడిపిన డ్రైవర్ శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే

చుంచుపల్లి: మాట్లాడుతున్న ఎంపీడీవో అశోక్‌కుమార్, అశ్వారావుపేట టౌన్: సర్వే చేస్తున్న పంచాయతీ సిబ్బంది

అశ్వారావుపేట టౌన్, జూన్ 10: మిషన్ భగీరథ పథకంపై ఇంటింటి సర్వేకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో, పంచాయతీ అధికారులు, సిబ్బంది సోమవారం సర్వేను ప్రారంభించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ అందించిన నల్లాల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్ చేస్తున్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జూన్ 10: మండలంలోని పది పంచాయతీల్లో సోమవారం మిషన్ భగీరథ ఇంటింటి సర్వే మొదలైంది. దీనిని ఎంపీడీవో మహాలక్ష్మి పరిశీలించారు.

చుంచుపల్లిలో..

చుంచుపల్లి, జూన్ 10 : మండలంలో ఇంటింటి నల్లా సర్వే కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారంరోజుల్లో సర్వే పూర్తికావాల్సి ఉన్నందున పంచాయతీల కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, పంచాయతీ ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ల సహకారంతో లాగిన్లు అన్ని తీసుకొని ప్రతి ఎనమరేటర్ 400 ఇండ్ల చొప్పున కార్యక్రమాన్ని చేపట్టారు. బాబూక్యాంప్, ఎన్‌కే నగర్ పంచాయతీల్లో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో అశోక్‌కుమార్ పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, గుమస్తాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు అందజేత

అన్నపురెడ్డిపల్లి: ఏకరూప దుస్తులను అందిస్తున్న మండల నోడల్ ఆఫీసర్ ఆనందరావు

అన్నపురెడ్డిపల్లి, జూన్ 10: స్థానిక మహిళా శక్తి కుట్టు కేంద్రం వద్ద విద్యార్థుల ఏకరూప దుస్తులను ప్రధానోపాధ్యాయులకు మండల నోడల్ ఆఫీసర్ ఆనందరావు సోమవారం అందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జూన్ 10: మండలంలోని 84 పాఠశాలల్లోని 2227 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఏపీఎం దుర్గారావు తెలిపారు. మరికొన్ని దుస్తులు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జూలూరుపాడులో..

జూలూరుపాడు, జూన్ 10 : మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ సెకడరీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు.

పెండింగ్ వేతనాల బిల్లులు చెల్లించాలి

మాట్లాడుతున్న జీ పద్మ

కొత్తగూడెం అర్బన్, జూన్ 10 : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న వారికి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు బిల్లులు వెంటనే చెల్లించాలని, సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.పద్మ, సుల్తానా డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటనర్సమ్మ, రాణి, రామలక్ష్మి, నజ్మా, సావిత్రి, క్రాంతి, సుష్మిత, అరుణ, రమాదేవి, ఈశ్వరమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

కూలీలైన్‌లో అంగన్‌వాడీ బడిబాట

బడిబాట ర్యాలీలో కౌన్సిలర్, ఏసీడీపీవో, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు

కొత్తగూడెం అర్బన్, జూన్ 10 : మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం బడిబాట నిర్వహించారు. కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి, ఏసీడీపీవో అరుణకుమారి ప్రారంభించారు. ఐదేళ్లలోపు పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం, బాలామృతం, పాలు, గుడ్లు, బిస్కెట్లు తదితర వాటి గురించి వివరించారు. సూపర్‌వైజర్ శారద, టీచర్లు గోగి రాధ, రజిని, ఆయాలు తులసి, అనసూర్య, వార్డు పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

ప్లాంట్ ఏర్పాటుతో ఇల్లెందుకు మనుగడ

స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ బృందం

ఇల్లెందు రూరల్, జూన్ 10: సింగరేణి జేకే 5 ఉపరితల గనిలో పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని సోమవారం ఉన్నతాధికారులతో కూడిన కార్పొరేట్ ప్రాజెక్ట్ ప్లానింగ్ బృందం పరిశీలించింది. జీఎం జాన్ ఆనంద్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో సింగరేణి ఇల్లెందు ఏరియాకు మనుగడ లభిస్తుందని పేర్కొన్నారు.

ఆపరేటర్ల పదోన్నతులు చేపట్టాలి

ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాజర్‌పాషా

మణుగూరు టౌన్, జూన్ 10: ఎన్నికల కోడ్ ముగిసినందున సింగరేణి మణుగూరు ఏరియాలో ఈపీ ఆపరేటర్ల పదోన్నతులకు సంబంధించి చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇన్‌చార్జి ఎస్‌ఓటూ జీఎం వెంగళరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆపరేటర్ల అధ్యక్షుడు నాజర్‌పాషా మాట్లాడుతూ.. అర్హత పరీక్షలు నిర్వహించి ఏ-గ్రేడ్, బీ-గ్రేడ్ ప్రమోషన్స్ ఆర్డర్ కాపీలు బ్యాక్‌డేట్‌తో కలిపి వెంటనే ఆపరేటర్లకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నరేశ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

16, 17 తేదీల్లో వ్యక్తిత్వ వికాస శిక్షణ

కొత్తగూడెం టౌన్, జూన్ 10 : స్టూడెంట్స్ టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్(ఎస్‌టీఈపీ) ఆధ్వర్యంలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించే ఉచిత సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌టీఈపీ నిర్వాహకులు కోరారు. సోమవారం స్థానిక ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన స్టేప్ జిల్లా కార్యనిర్వహణా కమిటీ సమావేశంలో విషయాలను వెల్లడించారు. 16, 17 తేదీల్లో గుంటూరు జిల్లాలో ఉచిత శిక్షణతోపాటు భోజన వసతి, మెటీరియల్, సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు చెప్పారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, సైకాలజిస్టు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, సంస్థ ప్రిన్సిపాల్ బత్తుల కృష్ణయ్య నేతృత్వం వహించే ఈ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 9963188715, 9550479388 నంబర్లకు సంప్రదించాలన్నారు. సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ సుగుణారావు, ఎండీ ముస్తఫా, బంగారి శంకర్, మొక్కల రాజశేఖర్, గడ్డం రాజశేఖర్, సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆయిల్‌పాంతో నికర ఆదాయం

ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

అశ్వారావుపేట, జూన్ 10: ఆయిల్‌పాం సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలంపాటు నికర ఆదాయం లభిస్తుందని మండల ఉద్యానాధికారి సందీప్, ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ చెప్పారు. అంతర పంటలతో అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి, లింగంపేట, మోతే గ్రామాల్లో రైతులు ఆయిల్‌పాం సాగు అధ్యయనం కోసం అశ్వారావుపేట మండలంలో సోమవారం పర్యటించారు. సాగులో యాజమాన్య పద్ధతులను తెలుసుకునేందుకు తోటలను సందర్శించారు. సాగు, ఆదాయం, అంతర పంటల సాగు, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు, మార్కెటింగ్ తదితరాంశాలను వీరికి సందీప్, బాలకృష్ణ వివరించారు. ఆయిల్‌పాం సాగుకు అన్ని రకాల నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు. అంతర పంటలుగా కోకో, వక్క వంటివి సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఆయిల్‌పాం గెలలను ఆయిల్‌ఫెడ్ సేకరించి, రవాణా చార్జీలను కూడా చెల్లిస్తుందని, దళారీ వ్యవస్థ ఉండదని చెప్పారు. రైతుల వెంట కామారెడ్డి జిల్లా కంపెనీ ఏరియా మేనేజర్లు సాయి కుమార్, పరమేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ ఉన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

నూతన అధ్యక్ష కార్యదర్శులు

మణుగూరు టౌన్, జూన్ 10: లయన్స్ క్లబ్ 30వ అధ్యక్షుడిగా నల్లగట్ల సత్యప్రకాశ్, సెక్రెటరీగా షేక్ మీరా హుస్సేన్, ట్రేజరర్‌గా ఎం.శ్రీనివాసరావు మణుగూరులోని స్నేహా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చార్టర్ ప్రెసిడెంట్‌గా పిల్లారిశెట్టి హరిబాబు, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. గాజుల పూర్ణచందర్‌రావు, అడబల నాగేశ్వరరావు, గబ్బెట రాజయ్య, కృష్ణమోహన్, భుక్యా ప్రసాద్, కాపా మురళీకృష్ణ, వెంకట పుల్లయ్య, డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, గూడవల్లి లక్ష్మణరావు, గాజుల రమేశ్, దండ రాధాకృష్ణ, దుగ్గి సతీశ్‌కుమార్, కముజు చంద్రమోహన్, బేతంచర్ల వెంకటేశ్వర్లు, సమ్మయ్య ఉన్నారు.

ట్రాక్టర్ ప్రమాదంలో 20 మందికి గాయాలు

గాయపడిన ఆదివాసీలు

చర్ల, జూన్ 10: ట్రాక్టర్ ప్రమాదంలో 20 మందికి తీవ్రగాయాలయ్యాయి. చర్ల మండలం పూసుగుప్ప పంచాయతీలోని వద్దిపేట సమీపంలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా దారెల్లి సమీపంలోని మడకగూడెం గ్రామానికి చెందిన 30 మంది ఆదివాసీలు ఆదివారం పూసుగుప్ప గ్రామంలో వివాహానికి హాజరై, సోమవారం మధ్యాహ్నం స్వగ్రామానికి ట్రాక్టర్‌లో తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యంలోగల వద్దిపేట సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ బోల్లా పడింది. సుమారు 20 మంది తీవ్